## గుండగాని కిరణ్ కు న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం



తుంగతుర్తి, నవంబర్ 23, (ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన విద్యార్థి నేత గుండ గాని కిరణ్ గౌడ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ లభించింది.సీనియర్ ప్రొఫెసర్ డా: జి. బి. రెడ్డి పర్యవేక్షణలో డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ లెజిస్లేటివ్ పవర్స్ అండర్ సెవెంత్ షెడ్యూల్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్-ఏ క్రిటికల్ స్టడీ, అనే అంశం పై విశ్లేషణాత్మక పరిశోధనకు గాను ప్రతిష్టాత్మకమైన న్యాయ శాస్త్ర విభాగం లో మిగతా 3లో..



తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA-SURYAPET
YADADRI BHUVANAGIRI
సోమవారం 24-11-2025

## నేడు ప్రపంచమంతా సర్వేలు గురుకుల విద్యార్థులే

గట్టుప్పల్

- దిగవంగత ప్రధాని పివి గొప్ప విద్యావేత్త అందుకే సర్వేల్ పాఠశాల స్థాపన
- సర్వేలు పాఠశాలకు భూమి ఇచ్చిన దార్శనికుడు మద్ది నారాయణరెడ్డి
- అత్యుత్తమ విద్య కోసమే సర్వేల్లో గురుకుల పాఠశాల
- రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు
- సౌకర్యాలు కల్పించే బాధ్యత మాది..చదివే బాధ్యత మీది

పీవీ నరసింహారావు, మద్ది నారాయణరెడ్డి ల కాంస్య విగ్రహాల ఆవిష్కరణ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



# వామ్మో.. వానరం

## • జంకుతున్న ప్రజలు

- నిత్యం జనావాసాల్లోనే..
- గుంపులు గుంపులుగా ఇళ్ళ పైకి..
- రక్షించండని స్థానికుల వేడుకోలు

నాగార్జున సాగర్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి):



తెల్లవారితే చాలు అక్కడి ప్రజలకు పక్షుల కిల కిలరాగలు వినిపించవ్వు,కేవలం కోతుల కిచకిచ లే స్వాగతం పలుకుతాయి.గత కొద్ది రోజులుగా నాగార్జునసాగర్ నందికొండ పట్టణంలో కోతుల బెడద తీవ్రరూపం దాల్చింది,గుంపులుగుంపులుగా ఊరి మీద పడుతున్న వానర సేన,ఇళ్లల్లోకి చొరబడి బీభత్సం సృష్టిస్తోంది.ఇంట్లో ఉంటే భయం,బయటకొస్తే దడ పట్టణ ప్రజల పరిస్థితి అట్లా తయారయ్యింది



## సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా గుడిపాటి నరసయ్య

- నక్సలిజాన్ని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరి
- అంచలంచలుగా ఎదిగిన నరసయ్య
- జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చిన మాజీ మంత్రి దామన్న

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 23(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన గుడిపాటి నర్సయ్య కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి దివంగత నేత

మిగతా 2లో..

## మహిళల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

7 లో

- సమాజ పురోగతికి మహిళ శక్తీకరణే బలం
- గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు నాసీ రకం చీరల పంపిణీ
- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సామెల్



## చీరల పంపిణితో మురిసిన
# మహిళా లోకం

- మహిళాలకు అండగా కాంగ్రాస్ ప్రభుత్వం
- మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- అర్హత కలిగిన ప్రతి మహిళకి చీరలు అందిస్తాం
- దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్
- దేవరకొండలో ఇందిరమ్మ చీరల పంపిణీ

దేవరకొండ, 23 నవంబర్ (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం దేవరకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన చీరల మిగతా 2లో..



# దామెరలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం

**లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

చౌటుప్పల్, నవంబర్ 23 ( ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ మండలంలోని దామెర గ్రామంలో సాతిరి రమేష్ దంపతులు నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం



నిర్వహించారు. పాలు పొంగించి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై రమేష్ కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారీ స్కోర్ సాధించిన సౌతాఫ్రికా

### రెండో రోజూ కొనసాగిన ఆధిపత్యం

### 489 పరుగుల భారీ స్కోర్ నమోదు

సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో రెండో రోజు ఆట ముగిసింది. ఈ సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 9-0 స్కోర్‌తో ఉంది. క్రీజులో యశస్వీ జైస్వాల్ (7), కే ఎల్ రాహుల్ (2) ఉన్నారు. ప్రస్తుతానికి సౌతాఫ్రికా కంటే భారత్ 480 పరుగుల వెనుకంజలో ఉంది. అంతకుముందు సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. 247/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికాకు ఓవర్‌నైట్ బ్యాటర్లు ముత్తుసామి, కైల్ వెరైన్ (122 బంతుల్లో 5 ఫోర్లతో 45) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి సెషన్‌ను ఆచితూచి ఆడిన ఈ జోడీ.. ఏడో వికెట్‌కు 88 పరుగులు జోడించింది. ఈ భాగస్వామ్యాన్ని విడదీసేందుకు భారత బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. చివరకు కైల్ వెరైన్(45)ను జడేజా ఔట్ చేసినా.. మార్కో జాన్సన్‌తో కలిసి ముత్తుసామి చెలరేగాడు. 192 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్న ముత్తుసామి.. 8వ వికెట్‌కు 97 పరుగులు జోడించారు. సిమన్ హార్మర్(5)తో కలిసి 9వ వికెట్‌కు 31 పరుగులు జోడించిన జాన్సన్.. ఆఖరి వికెట్‌కు 27 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. దాంతో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. సెనరన్ ముత్తుసామి(206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 109) శతకంతో చెలరేగగా.. మార్కో జాన్సెన్(91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 93) త్రుటిలో శతకం చేజార్చుకున్నాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(4/115) నాలుగు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా(2/75), మహమ్మద్ సిరాజ్(2/106), రవీంద్ర జడేజా(2/94) రెండేసి వికెట్లు పడగొట్టారు. సౌతాఫ్రికా లోయరార్డర్ అద్భుత బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయవకాశాలు దెబ్బతిన్నాయి.

ఈ మ్యాచ్‌లో భారత్ గెలవాలంటే అద్భుతం జరగాలి. సౌతాఫ్రికా 489 పరుగులు చేసేందుకు 151 ఓవర్లు ఆడింది. భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే దూకుడుగా బ్యాటింగ్ చేయాలి. తొలి ఇన్నింగ్స్‌లో 650 700 పరుగుల భారీ స్కోర్ చేయాలి. నాలుగో రోజు లంచ్ బ్రేక్ వరకు బ్యాటింగ్ చేసి.. ఆ తర్వాత సౌతాఫ్రికాను ఆలౌట్ చేయాలి. అలా కాకుండా భారత్ తక్కువ స్కోర్‌కే పరిమితమైతే సౌతాఫ్రికాకు విజయవకాశాలు మెరుగవుతాయి. ఇరు జట్లు పోటా పోటీగా ఆడితే మ్యాచ్ ఫలితం లేకుండా ముగుస్తుంది. అదే జరిగితే ఈ సిరీస్‌ను సౌతాఫ్రికా 1-0తో కైవసం చేసుకుంది. భారత బౌలర్ల వైఫల్యం భారత జట్టు విజయవకాశాలను దెబ్బతీసింది.

## సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా గుడిపాటి నరసయ్య

మొదటిపేజీ తరువాయి..

దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరుడు అయిన గుడిపాటి నరసయ్య నియామకం కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నాయి. గుడిపాటి నరసయ్య ప్రస్థానం విప్లవ పార్టీలో ప్రారంభమై చంద్ర పుల్లారెడ్డి వర్గంలో పనిచేస్తూ ఆనాటి నక్సలైట్ నాయకుడైన దుబ్బాక సంజీవరెడ్డి తో కలిసి అజ్ఞాతంలో ఉన్నారు. మాజీ మంత్రి దివంగత నేత దామోదర్ రెడ్డి ఆశీస్సులతో నక్సలిజాన్ని వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. ఆనాటి ప్రభుత్వం నరసయ్యకు ఉపాధి కల్పించడం జరిగింది. ఆటో రిక్షా నడుపుతూ కాంగ్రెస్ పార్టీలో దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా పని చేస్తూ నాడు జరిగిన జెడ్పీటిసి ఎన్నికల్లో దామోదర్ రెడ్డి ఆశీస్సులతో ప్రథమంగా జెడ్పీటిసిగా ఘన విజయం సాధించారు.2001 నుండి 2006 వరకు జడ్పీటీసీగా కొనసాగారు తుంగతుర్తి మండల జెడ్పీటిసిగా కొనసాగుతూ దామోదర్ రెడ్డికి కుడి భుజంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నియోజకవర్గంలో అహర్నిశలు కృషి చేశారు.అనంతరం నియోజకవర్గం ఎస్సీ గా మారడంతో దామోదర్ రెడ్డి ఆశీస్సులతో 2009 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిసారిగా అసెంబ్లీ టికెట్ సాధించి ఎన్నికల బరిలో నిలిచాడు. ఆ ఎన్నికల్లో నరసయ్య పరాజయం పాలయ్యారు. అనంతరం మరోమారు 2014 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రావడం జరిగింది కానీ రాజకీయ సమీకరణాల కూర్పులో భాగంగా ఉద్యమకారుడైన అద్దంకి దయాకర్ కు ఏఐసీసీ బీఫామ్ ఇవ్వడంతో నరసయ్యకు టికెట్ దక్కలేదు .అయినా పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నరసయ్య పని చేశారు నరసయ్య సతీమణి గుడిపాటి వెంకటరమణ తుంగతుర్తి మండల సింగిల్ విండో చైర్మన్ గా పనిచేశారు.కాంగ్రెస్ పార్టీ నంటిపెట్టుకొని పార్టీ పటిష్టత కోసం కృషి చేసిన నరసయ్యకు ఏఐసిసి సూర్యాపేట జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం బడుగు బలహీన వర్గాలకు పార్టీ కోసం కృషి చేసిన వారికి న్యాయం జరిగిందని మాట సర్వత్ర వినవస్తుంది .పార్టీ కోసం పనిచేసిన వారిని ఎల్లప్పుడూ పార్టీ గుర్తిస్తుందని ఎంతోమంది పోటీపడిన సూర్యాపేట డిసిసి అధ్యక్ష పదవి దళితుడైన నరసయ్యకు దక్కడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

# చీరల పంపిణీతో మురిసిన మహిళా లోకం

మొదటిపేజీ తరువాయి..

పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ సమక్షంలో అర్హత కలిగిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. మహిళా సాధికారతే తెలంగాణ ప్రగతి అనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి, కుటుంబ నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు. చీరల పంపిణీ సమయంలో ప్రతి మహిళా లబ్ధిదారుల వివరాలు నమోదు చేసి, భవిష్యత్ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తామని తెలిపారు. ఇది మహిళలకు మరిన్ని పథకాల ప్రయోజనాలు అందేలా చేస్తుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ చీరలు తెలంగాణ సంస్కృతికి చిహ్నమని, ఈ కార్యక్రమం ద్వారా మహిళల గౌరవం, సాంస్కృతిక గుర్తింపు మరింత వెలుగులోకి



ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. అందులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగు అని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి మంది మహిళలకు ఉచితంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలో 68,000కు పైగా చీరలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల కేంద్రం, మున్సిపాలిటీ కార్యాలయాల్లో నియోజకవర్గంలోని అర్హత కలిగిన ప్రతి మహిళకు చీరలు అందజేయబడతాయని ఆయన తెలిపారు. ఈ చీరలను రాజన్న సిరిసిల్ల హ్యాండ్‌లూమ్ నూలు రంగంలోనే తయారు చేయించడం వల్ల వేలాది మంది చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ చేనేత వృత్తి వస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, మహిళాశక్తి కార్యక్రమాలు, గృహలక్ష్మి వంటి పథకాలతో ప్రజా ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపీడీవో లు డానియల్, చంద్రమౌళి, ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, పార్లమెంట్ కో-ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, హనుమత్ వెంకటేష్ గౌడ్, డిపిఎం విజయలక్ష్మి,నాగలీల,పురుషోత్తం, విజయ్ కుమార్, ఎపిఎం లు మాతంగి కలమ్మ, కర్ణకంటి సరస్వతి, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర గౌతమి, రాంసింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు..

దేవరకొండ, నవంబర్ 23(ప్రజా జ్యోతి ) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బంజారా ముద్దుబిడ్డ, నిస్వార్ధపరుడు, నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సేవకులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం దేవరకొండ పట్టణంలోని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డి,బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,దండేకర్ ప్రసాద్,రమావత్ రమేష్, కేతావత్ శంకర్,జనీబాబా,పొట్ట మధు,ఆఫ్రోజ్,జమీర్ బాబా, ముదిగొండ హరిదాస్ ,సుధాకర్,నేనావత్ నాగార్జున్, జంగయ్య,వాడిత్య గణేష్, ప్రశాంత్, విక్కిపాల్గొన్నారు.



# యువత డ్రగ్స్, గంజాయి బారిన పడకండి

యమధర్మరాజు వేషంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయుడు

**తుంగతుర్తి, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):** నేటి యువత డ్రగ్స్, గంజాయి బారిన పడి తమ జీవితాలను చిందరవందర చేసుకోవద్దని సామాజిక కార్యకర్త ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలం కొత్తగూడెం టోల్గేట్ వద్ద గంజాయి డ్రగ్స్ కు




వ్యతిరేకంగా యమధర్మరాజు వేషం ధరించి గంజాయి డ్రగ్స్ వాడటం వల్ల జరిగే అనర్ధాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ అమూల్యమైన జీవితాన్ని కోల్పోతున్నారు అలాగే ఏమి తెలియని అమాయకులను కూడా ప్రమాదాల రూపంలో బలి తీసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు తీసుకోవద్దని నోడ్రగ్స్ సేవ్ లైఫ్ అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలు హత్యలు అత్యాచారాలకు ప్రధాన కారణం మత్తు పదార్థాలను సేవించడమే కారణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని సందేశాలతో కరపత్రాలు పంచుతూ మైక్ సెట్ ద్వారా ఫ్లెక్స్ ల ద్వారా అవగాహన కార్యక్రమ లు చేస్తున్నట్లు తెలిపారు. తన ప్రదర్శన ద్వారా యువత తమ బాధ్యతను గుర్తు తిరిగి గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ జీవితాల కు తామే బాధ్యత వహించాలని అన్నారు.


# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా గంగాధరి సుధీర్ కుమార్

**ఆలేరు నవంబర్ 23 ( ప్రజా జ్యోతి):** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షులు ముక్కెర్ల భిక్షపతి అధ్యక్షతన ఆలేరులో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ




సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై సంస్థ విధివిధానాలను తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గంగాధరి సుధీర్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి లక్ష్మణ్, స్టేట్స్ సోషల్ మీడియా సభ్యులు దిలీప్, విక్రమ్ గౌడ్, కురిమేటి రాజుకుమార్, రవికుమార్, సాగర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# వామ్మో.. వానరం



**నాగార్జున సాగర్ నవంబర్ 23 ప్రజా జ్యోతి:** తెల్లవారితే చాలు అక్కడి ప్రజలకు పక్షుల కిల కిలరాగాలు వినిపించవు,కేవలం కోతుల కిచకిచ లే స్వాగతం పలుకుతాయి.గత కొద్ది రోజులుగా నాగార్జునసాగర్ నందికొండ పట్టణంలో కోతుల బెడద తీవ్రరూపం దాల్చింది,గుంపులుగుంపులుగా ఊరి మీద పడుతున్న వానర సేన,ఇళ్లల్లోకి చొరబడి బీభత్సం సృష్టిస్తోంది.ఇంట్లో ఉంటే భయం,బయటకొస్తే దడ పట్టణ ప్రజల పరిస్థితి అట్లా తయారయ్యింది.తలుపు కాస్త తెరిచి ఉంచితే చాలు వంటింట్లోకి దూరి అన్నం గిన్నెలు ఎత్తుకెళ్లడం,ఫ్రిజ్ లు తెరిచి పాలు,పెరుగు ఆరగించడం కోతులకు నిత్యకృత్యమై పోయింది,మేడ మీద బట్టలు ఆరేయలన్నా,వడియాలు పెట్టాలన్నా హడలి పోతున్నారు.ఉదయం బడికి వెళ్లే చిన్న పిల్లల చేతిలో స్నాక్స్ బాక్సులు లాక్కోవడం,తిరగ బడితే కరవడానికి రావడం తల్లిదండ్రు లను ఆందోళనకు గురిచేస్తోంది.నిన్నటికి నిన్న ఓ వృద్ధురాలి చేతిలోని సంచిని లాక్కుని భయం దోళనకు గురి చేసింది,అంతేకాకుండా ఇలాంటి సంఘటనలు హిల్ కాలనీ,పైలన్ కాలనీ లలో తరచూ అనేకం చూస్తున్నం,పట్టణంలో కోతుల దాడులను చూసి స్థానికులలో కలకలం రేపుతుంది, పట్టణ పరిస్థితి ఇలా ఉంటే,అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన నాగార్జున సాగర్ పర్యాటక కేంద్రంలో ప్రస్తుతం వానర మూకల తీవ్రతతో పర్యాటకులలో అలజడి ప్రకృతి అందాలను,సాగర్ జలాశయాన్ని వీక్షించి ఆనందంగా గడపడానికి వచ్చే పర్యాటకులు కోతుల దాడితో బెంబేలెత్తి పోతున్నారు,ఇటీవల కాలంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు తెరవడంతో పర్యాటకుల సందడి నెలకొంది, స్థానిక చిరు వేపారులు తెలిపిన వివరాల ప్రకారం సాగర్ కొత్త వంతెన మీదుగా ప్రధాన జల విద్యుత్ కేంద్రం సమీపాలలో పర్యాటకుల తాకిరి భారీగా ఉంటుంది,ఈ ప్రదేశాలలో కోతులు గుంపులుగా తిరుగుతు,పర్యాటకులు ప్రకృతిని వీక్షించటానికి వచ్చిన వారిని



కూడా దాడి చేసినట్లు తెలిపారు,సాగర్ పరిసర ప్రాంతాల్లో,ముఖ్యంగా డ్యామ్ వ్యూ పాయింట్,మరియు పార్కుల్లో కోతుల సంచారం విపరీతంగా పెరిగింది.ఇవి ఒకటి రెండు కాదు,గుంపులు గుంపులుగా సంచరిస్తూ పర్యాటకులపై దాడి చేస్తున్నాయ్,పర్యాటకుల చేతిలో కనీసం మంచినీళ్ల బాటిల్ కనిపించినా,స్నాక్స్ ప్యాకెట్లు ఉన్నా క్షణాల్లో ఎగబడి లాక్కుపో తున్నాయి.అడ్డుకుంటే దాడికి దిగుతునాయి, ముఖ్యంగా చిన్న పిల్లలు,వృద్ధులతో వచ్చే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.ఆహ్లాదం కోసం వస్తే,ఈ కోతుల గోల వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని, హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ పర్యాటకుడు వాపోయారు.కేవలం పర్యాటకులే కాకుండా,ఇక్కడ ఉండే చిరు వ్యాపారులు కూడా కోతుల దెబ్బకు విలవిలలాడుతు న్నారు.తమ దుకాణాల్లోని తినుబండా రాలు,బత్తయి లను కోతులు ఎత్తుకెళ్తుండ టంతో జ్యూస్ వ్యాపారులు,చిరు వ్యాపారులు



ఆర్థికంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపి స్తున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి,కోతుల నివారణకు చర్యలు చేపట్టాలని, పర్యాటకులకు రక్షణ కల్పించాలని స్థానికులు మరియు యాత్రికులు కోరుతున్నారు.

# కనిపించిన దేవుడు భగవాన్ సత్యసాయి

సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ శతజయంతి సందర్భంగా ఘన నివాళులు

**మిర్యాలగూడ, నవంబర్ 23,( ప్రజాజ్యోతి ):** కనుల ముందు కనిపించిన దేవుడు భగవాన్ పుట్టపర్తి సత్య సాయిబాబా అని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు.సత్య సాయిబాబా శత జయంతి సందర్భంగా ఆదివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ సత్యసాయి సేవా ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, భారతదేశం నుండి కాకుండా దేశ విదేశాల నుండి భక్తులను సంపాదించుకున్న సత్య సాయి బాబా అపురూపమైన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాస శర్మ, వివిధ మండలాల తహసిల్దార్లు జవహర్లాల్, హేమలత, రాగ్యా నాయక్, కార్యాలయ సిబ్బంది, పొదిల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుండగాని కిరణ్ కు న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం

మొదటిపేజీ తరువాయి..



గుండగాని కిరణ్ గౌడ్ కి డాక్టరేట్ ని ప్రధానం చేశారు. సామాజిక,విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూనే ఉన్నత విద్యలో ప్రతిభను చూపిన కిరణ్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో ఐక్య విద్యార్థి సంఘాల వ్యవస్థాపక సభ్యుడిగా,టి.ఎస్.-ఓయూ జె.ఎ.సి. కి కన్వీనర్ గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో టీడీపీ విద్యార్థి విభాగం(టీఎన్ఎస్ఎఫ్) కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ యూనివర్సిటీల తో పాటు ఉమ్మడి నల్గొండ ,రంగారెడ్డి జిల్లాల ఇంచార్జి గా, తెలంగాణ బి. సి.ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు గా ప్రస్తుతం బి. ఆర్. ఎస్. పార్టీ విద్యార్థి విభాగం(బి.ఆర్.ఎస్.వి)రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కొనసాగుతూ అనేక సామాజిక ఉద్యమాలలోపనిచేస్తున్నారు. ఈ సందర్భంగా కిరణ్ ను గ్రామస్తులు, స్నేహితులు పలువురు అభినందించారు.

## తీర్మలాపురం గ్రామపంచాయతీలో చీరల పంపిణీ

చింతపల్లి డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)చింతపల్లి మండల వ్యాప్తంగా పండగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి చీరలను అర్హులైన ప్రతీ మహిళకు పంపిణీ చేస్తున్నట్లు



తెలిపారు. తీర్మలాపురం గ్రామంలో గ్రామ సంగం ఆధ్వర్యంలో మహిళ శక్తి చీరలను స్వయం సహాయక సంఘాల మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, విఓ జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గీతన్నల రణభేరి బహిరంగ సభ జయప్రదం చేయండి

నడిగూడెం ,నవంబర్ 23, ప్రజాజ్యోతి

నడిగూడెం కరివిరాల గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభ సందర్భంగా నవంబర్ 28 తేదీన సూర్యాపేట భారీ ప్రదర్శన బహిరంగ సభ



నిర్ణయిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర నలుమూల ల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం కేజీ కేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఆదివారం కరివిరాల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది బహిరంగ సభ అనంతరం 29 30 తేదీల్లో జరిగే ప్రతినిధుల మహాసభ లో రాష్ట్రంలో గీత కార్మికుల సమస్యల చర్చించి భవిష్య కార్యరచన రూపొందిస్తున్నారు ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేశామని సొసైటీలు పెన్షన్లు ఎక్స్గ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకుందామని మరెన్నో సాధించుకోవాల్సిన ఉందన్నారు ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు తుమ్మల వెంకటేశ్వర్లు, రామయ్య, రాజేష్, పుల్లయ్య కోటయ్య, మండవ నరసయ్య, కాటమయ్య, వెంకటేశ్వర్లు ,పనస రామచంద్రయ్య, తుమ్మల సుధాకర్ ,కేసగాని పాపయ్య ,చింతలపాటి మధు సాయి, నాగయ్య, ఉపేందర్, సైదులు, గుండు ఉపేందర్ ,తుమ్మల సతీష్, కేస గాని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# కష్టకాలంలో నిలబడే తోడే నిజమైన బలం

**తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు అండగా నిలుస్తున్న దాతలు**

**చిన్నారులకు నిత్యవసర సరుకులు అందజేసిన డి హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ చిర్ర సతీష్**

తుంగతుర్తి, నవంబర్ 23,(ప్రజా జ్యోతి): కష్ట కాలంలో నిలబడే తోడే నిజమైన బలం అంటారు..

ఆ మాటను నిజం చేస్తూ చిన్నారుల భవిష్యత్తు చిగురించాలన్న తపనతో దాతలు ముందుకు వస్తున్నారు. తల్లిదండ్రులను కోల్పోయి నానమ్మ తాతయ్య ల సమక్షంలో మౌనంగా జీవనం సాగిస్తున్న చిన్నారుల దుస్థితి తెలుసుకున్న ఒక మహానీయుడు తన హృదయాన్ని తెరిచి వారి కోసం ముందుకొచ్చాడు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బొజ్జ మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గతంలో తన భార్య సైతం అనారోగ్యంతో మృతి చెందింది.

కాగా వీరికి కుమారుడు వరుణ్, కూతురు వర్షిత ఉన్నారు. తల్లిదండ్రులను కోల్పోవడంతో చిన్న వయసులో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. వీరి స్థితిని తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల పరిధిలోని రామానుజపురం గ్రామానికి చెందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అకాడమీ డైరెక్టర్, బి హబ్ ప్రాజెక్ట్ మేనేజర్, వ్యక్తిత్వ వికాస శిక్షకుడు యువ కవి రచయిత చిర్ర నరేష్ స్ఫూర్తి ఫౌండేషన్, ఎక్స్ట్రా స్మైల్ ఫౌండేషన్ వారి సహకారంతో ఆదివారం మృతుడి నివాసానికి వచ్చి నిత్యవసర సరుకుల తో పాటు కొంత నగదును అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ...సమాజం పాటు ప్రతి మనిషి బాధ్యత అన్నారు. దాతలు చేస్తున్న సహాయం వారు నిశ్శబ్దంగా అనుభవిస్తున్న బాధను తుడిచే అమూల్యమైనంతటి వరం," అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో మరెందరో సహృదయులు ముందుకు రావడానికి మార్గం చూపుతుందన్నారు.



కళ్లకు కనిపించకపోయినా, ఈ చిన్నారుల జీవితాల్లో వెలుగునింపాలనే సంకల్పంతో నిత్యవసర సరుకులను అందజేసినట్లు తెలిపారు. చిన్నపాటి వయస్సులోనే జీవితంలోని చేదును ఎదుర్కొన్న ఈ బాలుర%–%బాలికలకు ప్రేమతో అందించిన సహాయంతో వారి కన్నుల్లో శోకాన్ని కొంతైనా తగ్గించి, భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచుతుంది అన్నారు. "చిన్నారులకు తండ్రిలా ప్రేమ, తల్లిలా ఆదరం ఇవ్వడం నానమ్మ తాతయ్య ల తో మనసుంటే మార్పు సాధ్యం%ౌ% ప్రేమ ఉంటే ఆశ నిండుతుందనీ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ చిన్నారులకు ఎలాంటి అవసరం ఉన్న మేము ముందుకు వస్తామని వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంపటి మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య,తుంగతుర్తి జడ్పిహెచ్ఎస్. ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, పుల్లూరు వెంకన్న, చిర్ర సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# నిడమనూరులో సర్పంచ్ రిజర్వేషన్స్ ఖరారు..

**నిడమానూరు, నవంబర్ 23(ప్రజాజ్యోతి):**




మండలంలోని 29 గ్రామ పంచాయతీల సర్పంచ్ రిజర్వేషన్లు ఆదివారం మిర్యాలగూడ అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ రిజర్వేషన్లు ఖరారు చేశారు. రిజర్వేషనలకు సంబంధించి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. సోమవారం అధికారులు అధికారికంగా రిజర్వేషన్లను ప్రకటించే అవకాశం ఉంది. తాజా సమాచారం ప్రకారం.. మండలంలో ఎస్సీ జనరల్ 3, ఎస్సీ మహిళ 3,ఎస్టీ–1, బీసీ జనరల్ 4,బిసి మహిళ–3,జనరల్ మహిళ 4,జనరల్ 6 , జనరల్ మహిళ 5రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉంది. గతంలో తీసిన రిజర్వేషన్లలో బీసీల పర్సెంటేజీని తొలగించి ఆ స్థానంలో జనరల్ కు కేటాయించేందుకు వీలు కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**-గ్రామాల వారీగా రిజర్వేషన్ల అంచనా..**

గుంటిపల్లి –జనరల్ (మహిళ), గుంటికగూడెం –జనరల్( మహిళ), ఇండ్లకోటయ్యగూడెం –బీసీ జనరల్, నిడమనూరు –బీసీ (మహిళ), పార్వతీపురం –బీసీ (మహిళ), శాఖాపురం– జనరల్(మహిళ), తుమ్మడం– బీసీ జనరల్, వల్లభాపురం– బీసీ (జనరల్), వేంపాడు– బీసీ జనరల్, వెంగన్నగూడెం– బీసీ (మహిళ), వెనిగండ్ల –జనరల్ (మహిళ),ఎర్రబెల్లి –జనరల్, బొక్కమంతలపాడు –ఎస్సీ (జనరల్), మారుపాక –ఎస్సీ (జనరల్), ముప్పారం –ఎస్సీ (మహిళ), రాజన్నగూడెం– ఎస్సీ( జనరల్), సూరేపల్లి –ఎస్సీ (మహిళ), ఊట్కూర్ ఎస్సీ (మహిళ), రేగులగడ్డ– ఎస్టీ జనరల్, బంకాపురం– జనరల్ ,బంటువారి గూడెం –జనరల్ (మహిళ), మార్లగడ్డ క్యాంపు– జనరల్, ముకుందాపురం– జనరల్ (మహిళ), నందికొండవారిగూడెం– జనరల్, నారమ్మగూడెం –జనరల్, సోమరిగూడెం –జనరల్ (మహిళ), వడ్డెరిగూడెం –జనరల్( మహిళ), వెంకటాపురం –జనరల్, ఎర్రగూడెం – జనరల్ గా ఖరారైయ్యాయి.

**- రిజర్వేషన్స్ ఖరారు కావడం పెరుగుతున్న ఆశావాహులు మధ్య తీవ్ర పోటీ..**

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలలో ఆశావహులు ఇప్పటినుంచే తామంటే తాము బరిలో నిలుస్తున్నామంటూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటాపోటీగా ఆశావహులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎంత ఖర్చయినా భరిస్తూ పోటీలో నిలిచి గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వల్ప మెజారిటీతో ఓడిన అభ్యర్థులు సైతం ఈసారి ఖచ్చితంగా గెలిచి తీరుతామని ప్రణాళికలను సైతం రూపొందించుకుంటున్నారు. అందులో భాగంగా గ్రామ ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు మాటామంతీ కలుపుతున్నారు. ఈసారైనా గెలిపించాలంటూ వేడుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందడి గ్రామాల్లో నెలకొంది.

# స్థానిక సంస్థల ఎన్నికలు పాత పద్ధతిలో నిర్వహిస్తామనడం బీసీలను మోసం చేయడమే

## 46 జీవో ప్రతులను చించి నిరసన వ్యక్తం చేసిన బీసీ జేఏసీ

మిర్యాలగూడ, నవంబర్ 23,( ప్రజాజ్యోతి ): పాత పద్ధతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామనడం బీసీలను మోసం చేయడమేనని బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ నియోజకవర్గం అధ్యక్షుడు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో జీవో 46 ప్రతులను చించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన



హామీని కాంగ్రెస్ తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి,పోరాటం చేయకుండానే పార్లమెంట్లో గట్టిగా పోరాడకుండానే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలకు వెళ్లడం బీసీలను నమ్మించి మోసం చేయడమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్ దగ్గర నుంచి కామారెడ్డి డిక్లరేషన్ వరకు బీసీలను ఎప్పుడూ మోసం చేస్తూనే ఉందన్నారు. 100సంవత్సరాలనుండి నుంచి ఇవ్వని బీసీ రిజర్వేషన్లు ఇప్పుడైనా ఇస్తారు అనుకున్నాం కానీ రిజర్వేషన్ల పార్టీ వ్యతిరేకులు ఉన్నతకాలం బీసీ రిజర్వేషన్లు దక్కేలా లేవన్నారు. బీసీల ఓట్లు కావాలి కానీ బీసీలు విద్య, ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ లలో ముందు ఉండడం బీసీ వ్యతిరేకులకు ఇష్టం లేదని అన్నారు. ఈ సీలంతా ఏకమై ఎన్నికల సమయంలో నోటా ద్వారా మన హక్కులను మనమే కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త జాడి రాజు, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, వడ్డెర సంఘం నాయకులు వద్దిరాజ్ రాజ్ కుమార్, బంటు సైదులు ముదిరాజ్,నక్క యాదగిరి, దాసరి వంశీ, మండల నాగరాజు, బన్నీ రవిచందర్,దోనేటి నాగయ్య,నాగార్జున్,ఇమ్రాన్ తదితరులుపాల్గొన్నారు.

# నడిగూడెం మండల సర్పంచుల రిజర్వేషన్ల వివరాలు.

నడిగూడెం, నవంబర్ 23, ప్రజా జ్యోతి: వచ్చే డిసెంబర్ నెలలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నడిగూడెం మండల సర్పంచుల రిజర్వేషన్ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. నడిగూడెం,రత్నవరం ఎస్సీ జనరల్, బృందావన




పురం,తెల్లబల్లి ఎస్సీ మహిళా, వేణుగోపాలపురం, చెన్న కేశవాపురం, సిరిపురం,రామాపురం జనరల్, నారాయణపురం,చాకిరాల,శ్రీరంగాపురం,ఇకే పేట తండా జనరల్ మహిళ, కరివిరాల,ఇకే పేట బీసీ జనరల్, కాగిత రామచంద్రపురం, వల్లాపురం బీసీ మహిళగా రిజర్వేషన్లు కేటాయించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో గ్రామాలలో ఎన్నికల సందడి నెలకొన్నది. నలుగురు గుమికూడిన చోట ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు.

# మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయం: మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు, నవంబర్ 23 (ప్రజాజ్యోతి): మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,యువజన రాష్ట్ర కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిడమనూరు మండలంలోని ఊట్కూరు,సోమవారిగూడెం, బంటువారిగూడెం,నందికొండ వారిగూడెం,నారమ్మగూడెం, పార్వతీపురం,



రాజన్న గూడెం,గుంటిపల్లి, నిడమనూరు, బంకాపురం, వెంకటాపురం,మారుపాక, ఎర్రబెల్లి,ఎర్రగూడెం, గ్రామాల్లో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం,యువజన రాష్ట్ర కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి హాజరై మహిళా సంఘాల ప్రతినిధుల సమక్షంలో అర్హత కలిగిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. అదేవిధంగా మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి, కుటుంబ ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు



చేస్తోంది. అందులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగు అని ఆయన తెలిపారు. చీరల పంపిణీ సమయంలో ప్రతి మహిళా లబ్ధిదారుల



వివరాలు నమోదు చేసి, భవిష్యత్ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తామని తెలిపారు. ఇది మహిళలకు మరిన్ని పథకాల ప్రయోజనాలు అందేలా చేస్తుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ చీరలు తెలంగాణ సంస్కృతికి చిహ్నమని, ఈ కార్యక్రమం ద్వారా మహిళల గౌరవం, సాంస్కృతిక గుర్తింపు మరింత వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి రామేశ్వరి మట్టారెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి ,ఏపిఎం నరహరి ,మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, కొండా శ్రీనివాస్ రెడ్డి, ముంగిశిమారయ్య,మాజీ సర్పంచ్ లపోరం అధ్యక్షుడుచేకూరి వంశీ,జైపాల్ రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య, చెరక శ్రీను,సిరసాల గిరి,జానీపాషా, కృష్ణయ్య,మేరెడ్డి వెంకట్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, మోసాల శ్రీను, వెంకటరమణ, మాజీ దాసరి వెంకన్న, బి వెంకన్న, కొండేటి శంకర్ ,రాజుబొల్లేపల్లి ,జానయ్య,నర్సింగ్ జానయ్య,ఉప్పరి మొగిలయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ,బొరెడ్డి అనుషారెడ్డి,వివోస్వాతి, లలిత,రాధ,మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## నాంపల్లిలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

నాంపల్లి, నవంబర్,23(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ వి కె శర్మ, మండల ప్రత్యేక అధికారిణి శోభారాణి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వీరమళ్ళ శైలజ పాల్గొని మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. మహిళా సంఘం మహిళలకు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళలకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మండల వ్యాప్తంగా 10,902 చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు పూల వెంకటయ్య మాట్లాడారు. దసరా బతుకమ్మ ఉత్సవాలలో పంపిణీ చేయాల్సిన చీరలను బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో చీరల పంపిణీ ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, అయినప్పటికీ ప్రభుత్వం ఏర్పడి రెండు ఎళ్ళలో ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు రైతు రు-



ణమాఫీ, రైతుబంధు, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, పేదలకు సన్న బియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం కల్పించిందన్నారు. మహిళ సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయం. గత ప్రభుత్వం పేదలకు బంక బియ్యం ఇచ్చేదని ఎవరు తినకుండా అమ్ముకునేవారని అన్నారు. కానీ ఈనాడు సీఎం రేవంత్ రెడ్డి పేదలకు కల్తి, పౌడర్ లేకుండా సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు సన్న బియ్యంతో కడుపు నింపుకుంటున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో అర్హులైన మహిళలకు త్వరలో రూ. 2500 పథకం అమల్లోకి వస్తుంది. మరి కొంతమంది అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు విడతల వారీగా వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య గౌడ్, బీసీ సంక్షేమ మండల మహిళా అధ్యక్షురాలు బిరుదోజు ఉషారాణి, మండల మహిళా కార్యదర్శి అరుణ, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, వెలుగు సీసీలు గాదెపాక శ్రీరాములు, వెంకటరమణ, కిషన్ నాయక్, అడ్వకేట్ కోరె కిషన్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నేతాల కొండలు, జీ. రాజు, జయ రాములు, కోటేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇడెం స్వరూప సేవా సంస్థ సేవలు అభినందనీయం

## వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

రామన్నపేట నవంబర్ 23 ప్రజా జ్యోతి
వెల్లంకి గ్రామంలో ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు గ్రామంలో సంస్థ అధ్యక్షులు ఇడెం రాధా శ్రీనివాస్ రెండు లక్షల రూపాయలతో సమకూర్చిన




ప్యూరిఫైడ్ 20 లీటర్ల సామర్థ్యం కలిగిన డ్రింకింగ్ వాటర్ క్యాన్లను ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇడెం స్వరూప సేవా సంస్థ అధ్యక్షులు ఇడెం రాధా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు,గ్రామ పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పన్నున్న వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, తలారి నరసింహ, గంజి రంగయ్య, సండ్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ నిర్మించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఉపేంద్ర రవీందర్ రెడ్డి

రామన్నపేట నవంబర్ 23 ప్రజా జ్యోతి
రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ప్రజల, రైతుల



సౌకర్యార్థం పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి తన సొంత నిధులు 80 వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన వాటర్ ట్యాంకును ఆదివారం రైతులు, గ్రామ ప్రజలతో కలిసి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ప్రారంభించి, రైతులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ వాటర్ ట్యాంక్ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, బాటసారులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, నాయకులు కూనూరు ముత్తయ్య, బండ శ్రీనివాసరెడ్డి, అంబటి యాదిరెడ్డి, దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, పొలపాక క్రిష్ణ, కునూరు రమేష్, లింగస్వామి, అప్పం శ్రీరాములు, మాంద్ర కిష్టయ్య, సంగిశెట్టి సత్యనారాయణ, కట్ట నరసింహారెడ్డి, కూనూరు శివ రాంప్రసాద్, దేవేంద్రమ్మ, బెల్లంకొండ దుర్గమ్మ, మోటే కలమ్మ, రైతులు తదితరులున్నారు.

# అభివృద్ధి పనుల పేరిట ప్రకృతి విధ్వంసం ఆపివేయాలి

## – జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

### శెట్టిపాలెం లో రోడ్డు పనుల పరిశీలన

వేములపల్లి, నవంబర్ 23,( ప్రజాజ్యోతి ): అభివృద్ధి పనుల పేరిట దేవాలయ భూములను, పచ్చని ప్రకృతిని విధ్వంసం



చేయడం నిలిపివేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. ఆదివారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో నిర్మిస్తున్న నాలుగు వరసల రోడ్డు పనులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సా దినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పెదమాం భరత్, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, కానీ ప్రభుత్వ భూమి ఎంతో ఉన్నప్పటికీ కొండలను, గుట్టలను, స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయ పరిసరాలను ధ్వంసం చేయటం సరైంది కాదన్నారు. అన్యక్రాంతమైన ప్రభుత్వ భూమి జోలికి వెళ్లకుండా, దేవాలయ పరిసరాలలో ఏళ్ల తరబడి పెరిగిన వృక్షాలను నిర్దాక్షిణ్యంగా నరికి వేస్తూ ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నారని, దీనితోపాటు రాళ్లను, మట్టిని, చెట్లను అక్రమంగా తరలిస్తున్నారని దుయ్యబట్టారు.
ఒకవైపు ప్రభుత్వం చెట్లను పెంచేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుండగా, అభివృద్ధి పనులంటూ మరోవైపు చెట్లను నరికి వేయటం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దృష్టి సారించి దేవాలయ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని, రోడ్డు నిర్మాణంలో జరుగుతున్న అక్రమాలను అడ్డుకోవాలని కోరారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. అనంతరం వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు చల్లమల్ల సీతారామరెడ్డి, జవ్వాజి సత్యనారాయణ, పెద్దమామ వెంకన్న, జానకిరామ్ రెడ్డి, నిమ్మల జానారెడ్డి ఉపేందర్ ప్రభాకర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హామీతో ఉపసంహరించుకున్న బిజెపి రిలే నిరాహార దీక్ష

ఆలేరు నవంబర్ 23( ప్రజాజ్యోతి) గుండ్ల గూడెం అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని బిజెపి చేపట్టిన రిలే నిరాహార దీక్ష ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీతో దీక్ష ఉపసంహరించుకున్నట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి తెలిపారు. ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గుండ్ల గూడెం గేటు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారానికి మూడు రోజులు అయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్ల గూడెం రైల్వే గేట్ కారణంగా గుండ్ల గూడెం శివ లాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వనందున కాలయాపన జరుగుతుంది. దీంతో విద్య వైద్యం ఉద్యోగం అవసరాల కోసం ఆలేరు రావడానికి గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గుండ్లగూడెం అండర్పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ మూడు రోజులపాటు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీనికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆరు నెలల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి దీక్ష ఉ





పసంహరించుకోవాలని కోరుతూ బిజెపి నాయకులకు నిమ్మరసం తాగించి దీక్షను విరమింప చేశారు. దీంతో ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందగంగేష్ జిల్లా కౌన్సిల్ నెంబర్స్ బోగ శ్రీనివాస్ వడ్డేమాన్ నరేందర్ ప్రధాన కార్యదర్శులు శేషత్వం అమరేందర్ సుంకరి సృజన్ ఎలగల వెంకటేష్ కార్యదర్శులు బైరి మహేందర్ గౌడ్ కట్ట అమరేందర్ రెడ్డి వడ్డేపల్లి కిషన్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన బూత్ అధ్యక్షులు మైదం రాంప్రసాద్ గాదే వాసు గడ్డం సందీప్ ఈసరపు శ్రీనివాస్ కొరుటూరి మధు పసుపు నూరి వీరేశం పంపరి లక్ష్మీనారాయణ నరసింహారెడ్డి కళ్లెం రాజు గిరిబోయిన పరుశరాములు కాంద్రాజు శ్రీనివాస్ శ్రీ రోజు శ్రీకాంత్ వెంటిక నవీన్ వినోద్ కొత్తపెల్లి శివ కళ్లెపు మధు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఇడెం శ్రీనివాస్ ఆశీర్వాదం

రామన్నపేట నవంబర్ 23 ప్రజా జ్యోతి:
మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు కనుతాల రాజశేఖర్ రెడ్డి వివాహం రామన్నపేట పట్టణంలోని గరికే రాధేసత్య ఫంక్షన్ హాల్ లో జరిగింది. వారి వివాహానికి వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఇడెం స్వరూప సేవా సంస్థ అధ్యక్షులు ఇడం రాధా శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి,గంట కర్ణాకర్ రెడ్డి, వరికుప్పల కాశీరాం తదితరులు పాల్గొన్నారు.



## దామెరలో ఉచిత వైద్య శిబిరం

నాంపల్లి, నవంబర్,23(ప్రజా జ్యోతి): బీఆర్ఎస్‌మహారాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని దామెర గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పూదరి సైదులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి,



వైద్య శిబిరం ప్రారభించారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా యువత ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు. అలాగే స్వేరోస్ ఆధ్వర్యంలో నాంపల్లి పీహెచ్సీలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి,తల్లోజు నరసింహ చారి,పూదరి యాదయ్య, స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్, అంజన్ కుమార్, కోన్ రెడ్డి ఏడుకొండలు,పూదరి కృష్ణ, నక్క శ్రీనివాస్, ప్రజలు తదితరులు పాల్గొనారు .

## పొడిచేడు గ్రామ అయ్యప్ప మాలాధారణ కార్యక్రమం

మోత్కూర్ నవంబర్ 23 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలో నీ పొడిచేడు గ్రామం భక్తి వాతావరణం అలుముకుంది. నార్కెట్ పల్లి మండలంలోని అయ్యప్ప సన్నిధానంలో భక్తులు భారీ సంఖ్యలో అయ్యప్ప మాలా ధరించడం ఘనంగా నిర్వహించారు. దేవాలయం వద్ద పూజారుల ఆశీర్వాదాలతో సంప్రదాయకంగా మాలా ధరిధరించారు, ప్రత్యేక పూజలు, పవిత్ర స్నానం అనంతరం అయ్యప్ప స్వామి ముద్రను ధరించడానికి గ్రామ యువకులు, అయ్యప్ప మాలాధారణ సందర్భంగా గ్రామ వీధులన్నీ భక్తి గీతాలతో మారుమ్రోగాయి. "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో వాతావరణం పవిత్రంగా మారింది. పొడిచేడు గ్రామ పెద్దలు మాట్లాడుతూ: "ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా గ్రామస్థులు ఆనందంగా అయ్యప్ప మాలాధారణ చేశారు. శ్రద్ధాభక్తులతో మాల ధరిస్తే అశీర్వాదాలు ప్రసాదిస్తాయని భక్తులు విశ్వసిస్తున్నారు" అని తెలిపారు. స్థానిక గురుస్వాములు వినియోగదారులకు అయ్యప్ప దీక్ష నియమాలు, ఆచారాలు, పాటించాల్సిన శీలాల గురించి వివరించారు. దీక్షలో పవిత్రత, నియమ నిష్టలు, సేవ భావం ముఖ్యమని తెలిపారు. కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించగా గ్రామంలో అయ్యప్ప దీక్ష ప్రారంభం కావడంతో వచ్చే 41 రోజుల పాటు పూజలు, భజనలు, భక్తి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు



## మహిళల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**సమాజ పురోగతికి మహిళ శక్తీకరణే బలం**

**గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు నాసీ రకం చీరల పంపిణీ**

**ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సామెల్**



తుంగతుర్తి, నవంబర్ 23,(ప్రజా జ్యోతి): మహిళల అభ్యున్నతి ఒక కుటుంబానిదే కాదు%ౌ% సమాజానిదీ, రాష్ట్రానిదనీ,ఈ సత్యాన్ని ప్రజా ప్రభుత్వం గాఢంగా అర్థం చేసుకొని మహిళల శక్తిని, సామర్థ్యాన్ని పెంపొందించే పథకాలనే ప్రథమ ప్రాధాన్యంగా అమలు చేస్తోందనీ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మహిళా శక్తి భవనంలో ఆడపడుచులకు చీరలు పంపిణీ చేసిన మాట్లాడారు.ప్రతి మహిళ ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఆరోగ్యం రంగాలలో ముందుకు సాగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్ముతోందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు నాసిరకం చీరలు పంపిణీ చేసిందని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిరిసిల్లలో తయారైన నాణ్యమైన సిల్క్,కాటన్ చీరలు మహిళలకు అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.మహిళల సంక్షేమం కోసం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం, గ్రామాల నుండి నగరాల వరకు మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందనీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, అదేవిధంగా వడ్డీ లేని రుణాలను మహిళలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో పాటు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సౌకర్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో మహిళలందరూ కాంగ్రెస్ పార్టీకి



మద్దతు తెలిపి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలు చీరలను అందుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేషు కుమార్, డిపిఎం బెనర్జీ,ఏపిఎం అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు రేగటి రవి, సంవిధాన్ మండల అధ్యక్షుడు మాచర్ల అనిల్ , నాయకులు ఉప్పుల రాంబాబు, పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, కాసర్ల గణేష్,పులి సత్తమ్మ, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,దాసరి శ్రీను, రేగటి వెంకటేష్, గంగ రాజు, తడకమల్ల పరుశురాం,ముత్యాల వెంకటేశ్వర్లు, కలకొట్ల మల్లేష్, మంగళ పల్లి నాగరాజు, మహిళా సంఘం అధ్యక్షురాలు జమున,మహిళా సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడికి ఘన స్వాగతం

### తన రాజకీయ గురువుకు నివాళులర్పించిన గుడిపాటి

తుంగతుర్తి, నవంబర్ 23,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏకతాటిపైకి వచ్చి నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. నియామక ఉత్తర్వులు అందుకున్న తర్వాత మొట్టమొదటిసారి తన సొంత మండలమైన తుంగతుర్తి వచ్చిన వెంటనే తనకు రాజకీయ బిక్ష పెట్టిన మాజీమంత్రి దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పీసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు.ఆయన మండలానికి చేరుకోగానే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు భారీ సంఖ్యలో హాజరై హర్షధ్వానాలతో ఆహ్వానించారు. అభినందనల మధ్య కొత్త అధ్యక్షుడికి పార్టీ



కండువాలు వేస్తూ, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. జిల్లా అగ్ర నాయకులు,పార్టీ బలపర్చడంలో ఆయన ఎంపిక కీలక మైలురాయి అయ్యిందని అభిప్రాయపడ్డారు. గ్రామాలలో పార్టీ క్యాడర్ ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నరసయ్య మాట్లాడుతూ... పార్టీ విలువలు, సిద్ధాంతాలను కాపాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం బలమైన పోరాటం చేస్తానని అన్నారు. శక్తివంతమైన కాంగ్రెస్‌ను జిల్లాలో నిర్మించడం నా మొదటి లక్ష్యం" అని హామీ ఇచ్చారు.పార్టీ శ్రేణులు ఏకతా భావంతో, కొత్త నాయకత్వంపై నమ్మకంతో, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయపథంలో ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



# కామ్రేడ్ మండ్ర పర్వతాలుకు ఎర్రజెండా అరుణాంజలి

## నివాళులర్పించిన జిల్లా కార్యదర్శి - ఎండీ జాహంగీర్

మోత్కూర్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం బుజిలాపురం గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాండ్ర పర్వతాలు భౌతిక దేహంపై ఎర్ర జెండా కప్పి అరుణాంజలి ఘటించి, వారి కుటుంబానికి సానుభూతిని తెలిపిన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్, అనంతరం ఆయన మాట్లాడుతూ. కామ్రేడ్ పర్వతాలు భూస్వాముల ఆగడాలను ఎదిరించి కష్టజీవుల పక్షాన పోరాడిన నాయకుడని, భూమికోసం బుక్తి కోసం నాడు జరిగిన పోరాటంలో పేదల పక్షాన నిలబడి భూపంపిణీలో గ్రామ అభివృద్ధి కోసం కామ్రేడ్ పర్వతాలు చేసిన కృషి మ-రువలేమని, తాను నమ్మిన సిద్ధాంతం కోసం అంకితభావంతో కడవరకు పనిచేసిన నాయకుడని కొనియాడారు. నాడు జరిగిన మహోన్నత మైన ఉద్యమాల ద్వారా అనేక గ్రామాలు, నైజాం నవాబుకు వ్యతిరేకంగా ఎదురొడ్డి, వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడమే కాక, వేలఎకరాల భూమి పంచిన వీర చరిత్ర, కమ్యూనిస్టులకు, ఎర్ర జెండాకు ఉందని అన్నారు. పేదల కష్టాలు, దోపిడీ, ఉన్నంత వరకు, కార్మిక, కర్షక, రైతు, ప్రజా సమస్యల పై వామ పక్షాలు ఉద్యమాలు



నిర్వహిస్తున్నాయని, ఎర్ర జెండా పోరాటల ద్వారానే పేదల బ్రతుకులు మారుతాయని, అన్నారు. పల్లెల్లో పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరచి, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా, ప్రతి కార్యకర్త, ఏకాగ్రత, దృఢసంకల్పంతో, అమరుల ఆశయ సాధన కోసం కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి చింతల కృష్ణా రెడ్డి, మెతుకు అంజయ్య, కొంపల్లి గంగయ్య, కందుకూరి నర్సింహా, మాండ్ర చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ విఠల్ రెడ్డి వర్ధంతి

ఆలేరు నవంబర్ 23 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి 34



వర్ధంతిని జిల్లా కోశాధికారి చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించగా ముందుగా వారి చిత్రపటానికి జిల్లా కార్యదర్శి బాల మల్లేష్ పూలమాలలు వేసి ఘీవర్ అర్పించారు ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మల్లేష్ హాజరై మాట్లాడారు ఈ కార్యక్రమంలో అంజయ్య వరలక్ష్మి, రవి, అనిత ,బాలయ్య ,సాయిలు, వెంకటేష్, రవి, సునీల్ ,రమేష్ ,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో రిజర్వేషన్ల ప్రక్రియను బహిష్కరించిన బీఆర్ఎస్, సిపిఎం, బిజెపి ప్రతినిధులు

గుండాల నవంబర్ 23 (ప్రజా జ్యోతి): గుండాల మండలంలో వార్డు రిజర్వేషన్ల ప్రక్రియ సందర్భంగా బిఆర్ఎస్, సిపియం, బిజెపి పార్టీల



ప్రతినిధులు సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 42% బిసి రిజర్వేషన్ ఇవ్వాలనే హామీతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులు, "కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బిసిలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించి, ఇప్పుడు మాట తప్పింద"ని ఆరోపించారు. వారి నిరసనకు సంబంధించి మండల కార్యాలయంలో ఆందోళన వ్యక్తం చేయగా, అధికారులు మాత్రం కాంగ్రెస్ ప్రతినిధుల సమక్షంలోనే వార్డు రిజర్వేషన్లు ఖరారు చేయడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అధికారుల నిర్ణయాన్ని రద్దు చేయాలని,బిసి రిజర్వేషన్లు 42% మేర అమలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చండీరాణి ఎంపిఓ సలీం సీనియర్ అసిస్టెంట్ దేవేందర్ గుండాల కార్యదర్శి మునోవర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సిపిఎం నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు .

# రైతు సేవా సహకార సంఘం గోదాం శంకుస్థాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చండూరు సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి) చండూరు రైతు సేవా సహకార సంఘం ఆవరణలో 38.56 లక్షలతో నిర్మించ తలపెట్టిన గోదాంను ఈరోజు ముఖ్య అతిథులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి



రాజగోపాలరెడ్డి మరియు డి సి సి బి నల్గొండ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ గోదాము ఏర్పాటు చేయడం వలన రైతులకు ఎల్లవేళలా ఎరువులను అందుబాటులో ఉంచవచ్చును అని ,అదేవిధంగా చండూరు రైతు సేవా సహకార సంఘాన్ని నష్టాల బారి నుండి లాభాల బాటలో నిలిపిన రైతు సేవ సహకార సంఘం ఛైర్మన్ కోడి సుష్మ వెంకన్నను మరియు పాలకవర్గాన్ని అభినందించారు. ఈ



కార్యక్రమంలో రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కొలిమి ఓంకారం, అనంత్ చంద్ర శేఖర్ ,మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ గోటి సుజాత వెంకటేశ్ యాదవ్ ,మస్థానిక నాయకులు, మున్సిపల్ కమిషనర్ మల్లేశం , పన్నాల లింగయ్య, అబ్బనబోఇన లింగం యాదవ్ , పల్లే వెంకన్న ,లక్ష్మణ్ ,కావలి ఆంజనేయులు, బూదరాజు ఆంజనేయులు ,సంజయ్ ,ధశరథ, పాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# రామాయణం కర్తగా వాల్మీకి కాగా సీతాయణం కర్తగా ఎర్రన్న

తుంగతుర్తి, నవంబర్ 23, (ప్రజా జ్యోతి): వాల్మీకి రాసిన రామాయణం రాముని పరంగా రాయగా అదే రామాయణంలోని సీతయానం పేరిట సీతకోణంలో ఎర్రన రాశారని ప్రముఖ సాహితీవేత్త కవి సాగర్ల సత్తయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నిర్వహించిన సాహితివేత్త కవి డాక్టర్ ఎర్ర హరికిషన్ రచించిన సీతా యానం పై పుస్తక సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా





హాజరై మాట్లాడారు. దళిత బహుజన అభ్యుదయ స్త్రీవాద భావజాలంతో పాటు ఆధ్యాత్మిక వాదాన్ని సమపాళ్లలో రంగరించి సీతారామ రూపొందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎర్ర హరికిషన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సాహితీ వేదిక అధ్యక్షులు శ్రీ గుండ గాని శ్రీనివాస్, విశిష్ట అతిథిగా శ్రీ గుడిపాటి సైదులు , ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ శీలా అవిలేను, శ్రీమతి నాగిరెడ్డి అరుణ జ్యోతి, శ్రీ పాలవరపు సంతోష్ , శ్రీ తాటికొండ సీతయ్య , శ్రీ గుండ గాని రాములు , మరియు ఆత్మీయ అతిథులుగా శ్రీ శీల భద్రయ్య , శ్రీ బండారి శంకర్ , శ్రీ సత్తెనపల్లి విప్లవ కుమార్ , శ్రీ కదారి స్టాలిన్, శ్రీ ఎర్ర హరీష్ అగ్నిహోత్ర , శ్రీ కనకం వెంకన్న శ్రీ రంగారావు , శ్రీ గుజ్జ సురేశ్ కుమార్, సాహితీవేత్తలు పాల్గొన్నారు

# తెలంగాణ మధ్యవర్తిత్వం, ఆర్బిట్రేషన్ కేంద్రం ఆధ్వర్యంలో 40 గంటల అడ్వకేట్ శిక్షణ ప్రారంభం

నార్కట్ పల్లి, నవంబర్ 23 ( ప్రజా జ్యోతి): మహాత్మా గాంధీ యూనివర్సిటీలో, తెలంగాణ రాష్ట్ర మధ్యవర్తిత్వం మరియు ఆర్బిట్రేషన్ కేంద్రం ఆధ్వర్యంలో, ఈరోజు ఉమ్మడి జిల్లాల నుండి వచ్చిన 50 మంది న్యాయవాదులకు మధ్యవర్తిత్వంపై 40 గంటల శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీ కె.లక్ష్మణ్ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరగనుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ..మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారం జరిగితే కక్షిదారులకు మాత్రమే కాకుండా వారి మధ్య సంబంధాలకు బలం చేకూరి తద్వారా తద్వారా శాంతి, సఖ్యత బలపడుతుందని పేర్కొన్నారు. అలాగే, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడంలో ఈ విధానం



కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. న్యాయ వ్యవహారాల్లో మధ్యవర్తిత్వ చట్టం ద్వారా వివాదాలను త్వరితగతిన పరిష్కరించవచ్చని, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు సమాజంలో ఉన్న విభేదాలకు కౌన్సెలింగ్ అందించడం ద్వారా అనేక కుటుంబాలు, కమ్యూనిటీ వ్యవస్థలు లాభపడుతున్నాయని వివరించారు. వేదాల కాలం నుంచే భారతదేశంలో శాంతి మార్గం ద్వారా వివాద పరిష్కారం ఉన్నదని, నేటి ఆధునిక సమాజంలో ఈ పద్ధతులు మళ్లీ వెలుగులోకి వస్తున్నాయని ఉదాహరణతో వివరించారు. దయానంద సరస్వతి గారి సామాజిక సేవా తత్వం, సమాజంలోని దురాచారాలను నిర్మూలించేందుకు చేసిన కృషిని ఆయన ప్రస్తావిస్తూ, కుటుంబ ఆస్తుల పంపకం వంటి సంక్లిష్ట కేసులను మధ్యవర్తిత్వం ద్వారా సత్వర న్యాయం సాధ్యమవుతుందని చెప్పారు. హైకోర్టు పర్యవేక్షణలో గతంలో ఒక వృద్ధ దంపతుల ఆస్తి వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించిన ఉదాహరణను ఆయన గుర్తుచేశారు. మధ్యవర్తిత్వ న్యాయవాది, తాను స్వీకరించిన కేసులో నిష్పాక్షిక ధోరణితో పక్షాల మధ్య స్నేహపూర్వక ఒప్పందం కుదిరేలా పనిచేయడం అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర మధ్యవర్తిత్వం మరియు ఆర్బిట్రేషన్ డైరెక్టర్ శ్రీ సి.హెచ్. పంచాక్షరి , శిక్షణలో పాల్గొనే కార్యక్రమంలో న్యాయవాదులు ఓపికతో పాఠ్యాంశాలను గ్రహించాలని కోరారు. ఈ చట్టం ద్వారా కేసుల పెండింగ్ తగ్గించి, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు.నల్గొండ జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి కె. కవిత, యాదాద్రి-భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. జయరాజు, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె. శిరీష పాల్గొన్నారు. నల్గొండ సీనియర్ సివిల్ జడ్జి మరియు ఇంచార్జ్ కార్యదర్శి శ్రీ పి పురుషోత్తం రావు సమన్వయకర్తగా వ్యవహరించారు. 40 గంటల శిక్షణ కార్యక్రమాన్ని సత్యరావు, శశి దేవి, ఆర్. రత్నతార, ఎస్. అరుణాచలం అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ అదనపు జిల్లా కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ డీఆర్ఓ అశోక్ రెడ్డి , డీఎస్పీ రవి , సీఐ నాగరాజు , ఎస్సై క్రాంతి కుమార్, ఎమ్మార్వో ఎల్. వెంకటేశ్వర్ రావు , చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ భీమరున్ రెడ్డి , డిప్యూటీ కౌన్సిల్ లెనిన్ బాబు , నల్గొండ జిల్లా కోర్టు నాజిర్ రాంబాబు , ఆర్ ఐ తరుణ్ అలాగే జిల్లా కోర్టు మరియు జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండలం లోని సర్పంచ్ ల రిజర్వేషన్లు ఇలా..

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 23, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలోని 31 గ్రామపంచాయతీలకు చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, అఖిలపక్ష పార్టీల సమక్షంలో ఆదివారం రిజర్వేషన్లను కేటాయించారు. సంస్థాన్ నారాయణపురం, అల్లం దేవి చెరువు గ్రామాలను బీసీ మహిళలకు, కొత్తగూడెం, చిమిర్యాల గ్రామాలు బిసి జనరల్ కేటగిరికి, జనరల్ కేటగిరీ కింద జనగాం, గుడిమల్కాపురం, కంకణాలగూడెం, లచ్చమ్మ గూడెం, మల్లారెడ్డిగూడెం, పలగట్టు తండా లు కేటాయించారు. జనరల్ మహిళలకు సర్వేల్, లింగం వారి గూడెం, కడీలబాయి తండా, పుట్టపాక, వావిళ్ళపల్లి గ్రామాలు దక్కాయి. ఎస్ టి జనరల్ కు డాకు తండా, గంగ మూల తండా, కడప గండి తండా, పల్లగట్టు తండా, తంబావి తండా గ్రామాలను, ఎస్టీ మహిళలకు బోటి మీది తండా, కొర్ర తండా, మరి బాయ్ తండా, రాధా నగర్ తండా, వెంకం బావి తండా, వాచ్య తండా, రాచకొండ తండాలు కేటాయించారు. ఎస్సీ జనరల్ కు చిల్లాపురం, మహమ్మదాబాద్ గ్రామాలు కేటాయించగా, ఎస్సీ మహిళలకు గుజ్జ కోతుల పురం గ్రామాలను రిజర్వేషన్ల ద్వారా కేటాయించారు.

## అనారోగ్య తో బాధపడుతున్న ఇబ్రహీంబి ని పరామర్శించిన చలమల్ల కృష్ణారెడ్డి

చండూరు నవంబర్ 23 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి ముఖ్య అనుచరుడు చండూరు పట్టణ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ జావేద్ తల్లి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకొని ఆదివారం నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో వారి నివాసానికి వెళ్లి



ఆమెను పరామర్శించి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండు వెంకట్ గౌడ్,వడ్డేపల్లి భాస్కర్, వంగూరి యాదయ్య యాదవ్, దేవ, బొమ్మకంటి సత్యనారాయణ, సురిగి నరసింహ గౌడ్, ఇక్బాల్,బిట్టు సత్యనారాయణ,వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు అన్ని రంగాలలో రాణించాలి

**ర్యాంకుల కోసం పిల్లలపై ఒత్తిడి,**

**తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలి**

**ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి**

**ప్రతి విద్యార్థికి చదువుతోపాటు శారీరక, మానసిక దృఢత్వం చాలా ముఖ్యం**

**పంతంగిలో రాష్ట్రస్థాయి కోకో క్రీడలు ప్రారంభం**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

చౌటుప్పల్, నవంబర్ 23, (ప్రజా జ్యోతి ) :



విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ఇతర అన్ని రంగాలలో రాణించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల క్రీడా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి కోకో క్రీడలను ఆదివారం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల కోకో క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాంకుల వేటలో పిల్లలపై విపరీతమైన మానసిక ఒత్తిడి తీసుకొస్తున్నారని, క్రీడల విషయంలో అప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని, ర్యాంకుల కోసమే కాకుండా క్రీడల్లో రాణించే విధంగా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని సూచించారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని, అనారోగ్యానికి గురికాకుండా మనల్ని



మనమే కాపాడుకోవచ్చని తెలిపారు... కోకో క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారునికి అభినందనలు తెలిపారు. పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రిపూట క్రీడల నిర్వహణకు విద్యుత్ దీపాలు అవసరం ఉన్నాయని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,పంచాయతీ కార్యదర్శి



చింతల శ్రీకాంత్, గ్రామ మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం తదితర మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

తుంగతుర్తి, నవంబర్ 23, (ప్రజా జ్యోతి): భారతదేశానికి మొదటగా సంపూర్ణ స్వాతంత్రం కావాలని గర్జించిన తొలి పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ ఏఐవై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలివుల్లా ఖాద్రి అన్నారు.ఆదివారం తుంగతుర్తిలో ప్రచార యాత్రలో పాల్గొని మాట్లాడారు.భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వంద



సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వచ్చే నెల డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ప్రజాస్వామికవాదులు మేధావులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. అంతేకాక భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం నాటి నైజాం నవాబును గద్దె దించడానికి జరిగిన సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటంలో సిపిఐ పార్టీ అగ్ర భాగాన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలంగాణ రైతు సంఘం కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్ ఉపాధ్యక్షులు ఉప్పలయ్య సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరి గుగులోతు రాజారం, సిపిఐ నాయకులు కోట రామస్వామి, పున్నయ్య, ఫయాజ్ ,ఏక్ బాల్ , శ్రీకాంత్, మల్లయ్య, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రికార్డుల తనిఖీ

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడతకు సంబంధించి సామాజిక తనిఖీ భూదాన్ పోచంపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతిలలో తేదీ 24-11-2025 నుండి 29-11-2025 వరకు జరుగనున్నదని ఎంపీడీఓ ఆర్.భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సుమారు రూ. 4.00 కోట్ల పనులకు (2.50 కోట్లు వేతనాలు మరియు 1.50 కోట్లు మెటీరియల్) సంబంధించిన పూర్తి రికార్డులను రీసోర్స్ పర్సన్ సర్వయ్య బృందం ఆధ్వర్యంలోని సామాజిక తనిఖీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన బహిరంగ వేదిక తేదీ 01-12-2025 సోమవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.00 గం.ల నుండి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

### వర్గీకరణ చేయకుండా ప్రభుత్వం జీవోనా?

బీసీలకు ఉన్న రిజర్వేషన్లు కూడా రాకుండా సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శించారు. 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అసాధ్యమని అన్నారు. ట్రిపుల్ టెస్ట్ పూర్తి చేయకుండా రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచలేవని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నా కాంగ్రెస్ మోసం చేస్తున్నారని దాసోజు శ్రవణ్ తెలిపారు. డెడికేటెడ్ కమిషన్ బదులు ప్లానింగ్ శాఖ ద్వారా కులగణన చేశారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఈ కులగణన చెల్లదని చెప్పారు. రాజకీయంగా బీసీల వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. బీసీల వర్గీకరణ చేయకుండా ప్రభుత్వం జీవో ఇచ్చిందని అన్నారు. సుప్రీంకోర్టు చెప్పిన రెండో టెస్ట్ కాంగ్రెస్ సర్కార్ ఫెయిలైందని చెప్పారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది

### గత ప్రభుత్వ అప్పుల భారంతోనే రాష్ట్రం ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుంది

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 23 ( ప్రజా జ్యోతి ) : ప్రాజెక్టులు, అభివృద్ధి పేరిట గత బి ఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వివిధ గ్రామాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రోజునే చీరలు, పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. బిఆర్ఎస్ చేసిన భారీ అప్పులకు వడ్డీ కట్టేందుకే మరింత అప్పు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే కాంగ్రెస్ అధికారం కోల్పోతామని తెలిసినా ప్రజల కోసమే సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని



గుర్తుచేశారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతోనే కాంగ్రెస్ తొలి అడుగుగా చీరల పంపిణీని చేపట్టిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళల గౌరవం, విశ్వాసం దెబ్బతినకుండా మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలలో మహిళలు, పేదల బతుకులను మార్చడం, ఇబ్బందులను తొలగించడం కోసం ఎక్కడా లేని విధంగా బెల్ట్ షాపులను మూసివేయించామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, నారాయణపురం మాజీ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, వాంకుడోత్ బుజ్జి నాయక్, ఏపీఎం యాదయ్య, సీసీ లు నరసింహ, కల్పన, మండల సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, కార్యదర్శి దీప తదితరులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి తల్లి లక్ష్మమ్మ కన్నుమూత, ప్రముఖుల సంతాపం

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ ఆదివారం అనారోగ్యంతో తుదిశ్వాస



విడిచారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే గ్రామంలో, కుటుంబ సభ్యులలో తీవ్ర విషాదం నెలకొంది. లక్ష్మమ్మ భౌతికకాయాన్ని సందర్శించడానికి ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అంత్యక్రియల సమయంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, గౌర్ల కాపరుల



సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, టీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు లక్ష్మమ్మకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. గ్రామస్తులు, బంధువులు, ప్రజాప్రతినిధులు కలిసి లక్ష్మమ్మ అంత్యక్రియల్లో పాల్గొని ఆమెకు తుది వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులకు ధైర్యం, ఓర్పు కలగాలని పలువురు ఆకాంక్షించారు.

## మహిళలను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య.

ఆలేరు నవంబర్ 23 ( ప్రజా జ్యోతి) మహిళలను కోటేశ్వరులను చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని



గుండ్లగూడెం రైతు వేదికలో ఎస్ హెచ్ జి మహిళ సభ్యులకు యూనిఫాం మరియు చీరల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ కాం



గ్రెస్ పార్టీ మహిళలను కోటేశ్వరులు చేయడంలో ముందుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం మహిళ సహకార అభివృద్ధి సంఘం చైర్మన్ బండ్రు శోభారాణి, డీఆర్డీఓ నాగిరెడ్డి, అదనపు డీఆర్డీఓ జంగారెడ్డి, మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఏపిఎం సత్యనారాయణ, మండల సమైక్య వివిధ గ్రామ సంఘాల వివో ఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రజ్యోతి విలేఖరి లక్ష్మీనారాయణ తల్లికి నివాళులు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)
మండలంలోని ఆంధ్రజ్యోతి పత్రిక విలేఖరి సోమవారపు లక్ష్మీనారాయణ మాతృమూర్తి సుగుణమ్మ ఆదివారం



కన్నుమూశారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కుడికాల అఖిల బలరాం, నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, కొయ్యడ నర్సింహలతో పాటు మండల విలేకరులు, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పువ్వుల మాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు

నాంపల్లి, నవంబర్, 23 (ప్రజా జ్యోతి):
భగవాన్ సత్యసాయి బాబా ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచ వ్యాప్తంగా అసంఖ్యాకమైన భక్తులను సంపాదించుకున్న



సాయిబాబా శత జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్ ఆర్ కె. శర్మ, స్థానిక ఎస్సై కే లింగారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పట్ల గౌరవప్రదమైన ఆధ్యాత్మిక అభిమానాన్ని చాటుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్లు వెంకటేష్, రాణిసుధా, సుప్రియ, ఆపరేటర్ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):
పురపాలక కేంద్రంలోని సీతవానిగూడెం గ్రామానికి చెందిన దోటి లింగస్వామికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 60,000 చెక్కును ఆదివారం వార్డు అధ్యక్షులు సామల సుధాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంగాదేవి మహేష్, సామల రాజు రెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళలను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

గుండాల, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):
మహిళను ఓటు బ్యాంకుగా చూసే కాలం ముగిసింది%ొ% ఇప్పుడు మహిళలను కోటీశ్వరులను చేసే రాజకీయాలు మొదలయ్యాయి" అని



ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. గుండాల మండలంలోని రైతు వేదికలో మహిళ సభ్యులకు యూనిఫాంలు, చీరల పంంిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళ చేతిలో ఆర్థిక శక్తి పెడుతోంది. కొందరు రాజకీయ నాయకులు చీరలతో ఓట్లు తీసుకున్నారు%ొ% కానీ మా ప్రభుత్వం మహిళల చేతిలో కోట్లు పెట్టే దిశగా అడుగులు వేస్తోంది" అని హెచ్చరించారు. అదేవిధంగా,మహిళ ఎదుగుదలే గ్రామాల భవిష్యత్తు. మహిళను బలపరిచినప్పుడు కుటుంబం బలపడుతుంది, సమాజం మారుతుంది. కోటీశ్వరి మహిళల లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని స్పష్టంగా



తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, పిసిసి చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి, పొడిచేటి వెంకన్న, కొడపర్తి భాస్కర్, దేవనబోయిన ఐలయ్య, ఎండి షర్ఫుద్దీన్, తహసీల్దార్ ఎస్. హరికృష్ణ, వీఆర్ఓ లింగయ్య, కార్యదర్శి మునోహర్, గ్రామ మహిళా సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ధైర్యం, త్యాగనిరతిలో చత్రపతి యువతకు ఆదర్శప్రాయుడు

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

## శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

మిర్యాలగూడ,నవంబర్ 23,( ప్రజాజ్యోతి ):
హిందూ స్వరాజ్య స్థాపన కోసం చత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధైర్య సాహసాలు,త్యాగనిరతి నేటి యువతకు ఎంతో ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమని, శివాజీ ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు సాగాలని మిర్యాలగూడ





ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) అన్నారు. మిర్యాలగూడ లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో సాగర్ రోడ్ లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ,శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన హిందూ వాహిని సభ్యుల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కష్టతర పరిస్థితుల్లో ఉన్న సమయంలోఅచంచలమైన భక్తి విశ్వాసాలతో ప్రజలను ఏక తాటిపైకి తీసుకువచ్చి దేశ ఐక్యతను కాపాడేందుకు ప్రయత్నం చేసిన శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని గుర్తు చేశారు. ధర్మం కోసం, దేశం కోసం మనమందరంరాజకీయాల కతీతంగా అభివృద్ధి కోసం ముందుకు రావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు, బిజెపి నాయకుడు రేపాల పురుషోత్తం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, సామాజికవేత్త ప్రముఖ రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్, బెజ్జం సాయి, గాలం వెంకన్న యాదవ్, తదితరులు ఉన్నారు.

## చౌటుప్పల్ లో చీఫ్ సెక్రటరీకి తహసిల్దార్ వీరబాయి స్వాగతం

చౌటుప్పల్, నవంబర్ 23 ( ప్రజా జ్యోతి ) :
తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆదివారం చౌటుప్పల్ కు వచ్చిన సందర్భంగా స్థానిక మండల తహసిల్దార్ వీరాబాయి బోకే అందజేసి స్వాగతం పలికారు. సంస్థాన్ నారాయణపురం



మండలంలోని సర్వేలు గురుకుల విద్యాలయంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, భూదానోద్యమ ప్రముఖులు, గురుకుల విద్యాలయ స్థలదాత మద్ది నారాయణరెడ్డి ల కాంస్య విగ్రహాల ఆవిష్కరణకు వెళుతున్న తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు చౌటుప్పల్ ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో కొద్దిసేపు ఆగిన సందర్భంగా తహసిల్దార్ వీరబాయి తన సిబ్బందితో వెళ్లి కలిశారు. తహసిల్దార్ తో పాటు మండల రెవెన్యూ గిర్దావరీ కొప్పుల సుధాకర్ రావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

### అక్షరం ఆరోగ్యం ఆర్థికంతో స్వేరోస్ నెట్ వర్క్ ముందడుగు

కోదాడ టౌన్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణ పరిధిలో, నియోజకవర్గ స్థాయిలో ఆదివారం డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పట్టణ కేంద్రంలో





ప్రతిజ్ఞ దివాస్ లో భాగంగా మండల అధ్యక్షులు పాముల రాకేష్ అధ్యక్షతన రంగా థియేటర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి అనాధలకు అన్నదానం, శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో, ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెడపకు రవికుమార్ స్వేరో, మాతంగి ఏసుబాబు, కొండపల్లి శ్రీకాంత్, మోహన్ కుమార్, పాముల శంబయ, పైడిపల్లి సాగర్, పాముల వెంకన్న, జ్యోతిరాణి, కాంపాటి వీరస్వామి, గోపాలస్వామి, తదితరలు పాల్గొనడం జరిగింది.

# మిర్యాలగూడ నియోజకవర్గంలో ఖరారైన సర్పంచ్ రిజర్వేషన్లు

## అన్ని రాజకీయ పక్షాల సమక్షంలో మహిళా రిజర్వేషన్లు ఖరారు చేసిన సబ్ కలెక్టర్

మిర్యాలగూడ,నవంబర్ 23, ( ప్రజాజ్యోతి ): బీసీ రిజర్వేషన్లు కొలిక్కి రాకపోవడంతో పాత పద్ధతిలోనే స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమైన నేపథ్యంలో డెడికేషన్ కమిషన్ ఇచ్చిన నిబంధనల మేరకు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ నియోజకవర్గంలో సర్పంచుల రిజర్వేషన్ల ప్రక్రియను ఆదివారం అధికారులు పూర్తి చేశారు. 50 శాతానికి రిజర్వేషన్లు మించకూడదన్న నిబంధన మేరకు మహిళా రిజర్వేషన్ కోసం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పక్షాల సమక్షంలో, వీడియో నిఘా నడుమ సంబంధిత అధికారులు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేశారు. దీంతో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన అన్ని గ్రామాల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలంలో 13 గ్రామపంచాయతీలకు గాను బాల్నేంపల్లి(ఎస్టీ మహిళ), మొల్కచెర్ల (ఎస్టీమహిళ),ముదిమాణిక్యం(ఎస్టీ జనరల్), నడిగడ్డ (ఎస్టీ జనరల్), కొత్తనందికొండ (ఎస్టీ మహిళ), ఉల్సాయిపాలెం (ఎస్టీ జనరల్), అడవిదేవులపల్లి జనరల్, చాంప్లాతండా (జనరల్ మహిళ), చిట్యాల (జనరల్), గోన్యాతండా (జనరల్),జిలకరకుంటతండా (జనరల్ మహిళ), బంగారికుంటతండా(జనరల్, నల్లమెట్టతండా (జనరల్ మహిళ) గా ఉన్నాయి.

దామరచర్ల :- మండల వ్యాప్తంగా 35 గ్రామపంచాయతీలు ఉండగా రాజగట్టు (ఎస్సీ జనరల్),తాళ్లవీరప్పగూడెం(ఎస్సీ జనరల్), తెట్టెకుంట (ఎస్సీమహిళ),



వాడపల్లి (ఎస్సీ మహిళ), బెట్టెతండా (ఎస్టీ జనరల్), బొల్లిగుట్టతండా(ఎస్టీజనరల్), కల్లెపల్లి (ఎస్టీ మహిళ), కేశవాపురం (ఎస్టీ జనరల్), కేజేరెడ్డి కాలనీ (ఎస్టీ జనరల్), లావూరి భీక్యాతండా (ఎస్టీమహిళ),మంగళదుబ్బతండా (ఎస్టీ మహిళ), నర్సాపురం (ఎస్టీమహిళ), పుట్టగడ్డతండా (ఎస్టీమహిళ),రాళ్లవాగుతండా (ఎస్టీ జనరల్), శాంతినగర్ (ఎస్టీజనరల్), తిమ్మాపురం (ఎస్టీ జనరల్), వీర్లపాలెం (ఎస్టీ మహిళ), వాచ్యాతండా (ఎస్టీమహిళ),బాలాజీనగర్ండా (జనరల్ మహిళ), బాండావతండా(జనరల్), బొత్తలపాలెం (జనరల్), దామరచర్ల (జనరల్ మహిళ), దిలావర్పూర్ (జనరల్), గోన్యాతండా (జనరల్ మహిళ), జైత్రాంతండా (జనరల్), కొండ్రపోల్ (జనరల్ మహిళ), మానండా (జనరల్),నూనావతండా(జనరల్ మహిళ), తూర్పుతండా (జనరల్ మహిళ), గాంధీనగర్ (జనరల్ మహిళ), ఇర్కిగూడెం (జనరల్), కేతావతండా (జనరల్), కొత్తపేటతండా (జనరల్), పార్థునాయక్ తండా (జనరల్ మహిళ) గా ఉన్నాయి.

మిర్యాలగూడ :- మండలంలో 46 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉ న్నాయి.దొండవారిగూడెం (బీసీ జనరల్), రాయినిపాలెం (బీసీ జనరల్), శ్రీనివాస్ నగర్ (బీసీ మహిళ), ఆలగడప (ఎస్సీ మహిళ), చిల్లాపురం (ఎస్సీ జనరల్),గోగువారిగూడెం(ఎస్సీ మహిళ), సుబ్బారెడ్డిగూడెం(ఎస్సీ జనరల్), తడకమళ్ల (ఎస్సీ జనరల్), తక్కెళ్లపల్లి (ఎస్సీ మహిళ), వెంకటాద్రిపాలెం (ఎస్సీ మహిళ), జప్తివీరప్పగూడెం (ఎస్సీ జనరల్),భల్లునాయక్ండా (ఎస్టీ మహిళ), బోట్యానాయక్ండా (ఎస్టీ జనరల్), చింతపల్లి(ఎస్టీ జనరల్), హట్యాతండా (ఎస్టీ మహిళ), ఐలాపురం (ఎస్టీ జనరల్), జంకుతండా (ఎస్టీ మహిళ), జటావతండా (ఎస్టీ మహిళ), కాల్వపల్లితండా (ఎస్టీ మహిళ), కిష్టాపురం (ఎస్టీ మహిళ), కొత్తపేట (ఎస్టీ మహిళ),కుంటకిందితండా (ఎస్టీ జనరల్), కూర్యాతండా (ఎస్టీ మహిళ),లావూరితండా(ఎస్టీ జనరల్), సీత్యాతండా (ఎస్టీ జనరల్), వాటర్యాంక్ండా (ఎస్టీమహిళ), అన్నారం (జనరల్ మహిళ), అవంతీపురం (జనరల్ మహిళ), బాదలాపురం (జనరల్ మహిళ), ధీరావతీండా (జనరల్ మహిళ), గూడూరు (జనరల్),జాలుబావితండా, జేత్రాతండా (జనరల్ మహిళ), కాల్వపల్లి (జనరల్ మహిళ), కొత్తగూడెం (జనరల్), లక్ష్మీపురం (జనరల్), సామ్యగానితండా (జనరల్), తుంగపాడు (జనరల్), ఉట్లపల్లి (జనరల్),భాగ్యగోపసముద్రంతండా (జనరల్ మహిళ), దుబ్బతండా (జనరల్), ముల్కలకాల్వ ( జనరల్ మహిళ), రుద్రారం (జనరల్ మహిళ), తక్కెళ్లపాడు (జనరల్), టీక్యాతండా (జనరల్ మహిళ), యాద్గార్పల్లి (జనరల్)గా ఉన్నాయి.

వేములపల్లి:- మండల వ్యాప్తంగా 12 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి కామేపల్లి (బీసీ జనరల్), రావులపెంట (బీసీ జనరల్), సల్కునూరు (బీసీ జనరల్), మొల్కపట్నం (ఎస్సీ మహిళ), శెట్టిపాలెం (ఎస్సీ జనరల్),వేములపల్లి(ఎస్సీ మహిళ), ఆమనగల్లు (జనరల్),తిమ్మారెడ్డిగూడెం(జనరల్),అన్నపరెడ్డిగూడెం(జనరల్ మహిళ),బుగ్గబావిగూడెం(జనరల్ మహిళ), లక్ష్మీదేవిగూడెం(జనరల్), మంగాపురం (జనరల్ మహిళ) మాడ్గులపల్లి మండల వ్యాప్తంగా 28 గ్రామపంచాయతీల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి బొమ్మకల్ (బీసీ మహిళ) ధర్మాపురం (బీసీ జనరల్),గండ్రవానిగూడెం(బీసీ మహిళ), గారకుంటపాలెం (బీసీ జనరల్) గా వున్నాయి.

మాడ్గులపల్లి :-మండలం లో మాడ్గుల పల్లి (బీసీ జనరల్), పాములపాడు(బీసీ జనరల్), తోపుచర్ల (బీసీ మహిళ), భీమనపల్లి (ఎస్సీ జనరల్), గుర్రప్పగూడెం (ఎస్సీ జనరల్), కల్వలపాలెం (ఎస్సీ మహిళ), కుక్కడం (ఎస్సీ మహిళ),



అభంగాపురం (ఎస్టీ జనరల్), గజలాపురం (ఎస్టీ జనరల్), ఇందుగుల (ఎస్టీ మహిళ), చెర్వుపల్లి (జనరల్),ఇసుకబావిగూడెం(జనరల్ మహిళ), కేశవాపురం (జనరల్ మహిళ),మంచనపల్లి(జనరల్),సీత్యాతండా(జనరల్ మహిళ), నారాయణపురం(జనరల్), పూసలపాడు (జనరల్), పోరెడ్డిగూడెం(జనరల్ మహిళ) గా రిజర్వేషన్లు ఖరారైనట్లు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్ శర్మ,తహసీల్దార్లు జవహర్లాల్, శ్రీరాములు సురేష్ కుమార్ డీఎల్ పి ఓ.రాఘవరావు, సీనియర్ అసిస్టెంట్ అలీ తదితరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ఆలేరు నవంబర్ 23 ( ప్రజాజ్యోతి). యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం కాంగ్రెస్ గ్రామశాఖ నాయకులు తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య డీసీసీ అధ్యక్షుడు గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సైదాపురం సురేష్ అద్వర్యంలో తుంగ మణెమ్మ, కిరణ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలుపు జెండాలు ఎగరవేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీత శ్రీహరి, మాజీ ఉప్ప సర్పంచ్ గడ్డమీది నరేష్ మండల నాయకులు బుగ్గ నవీన్, సిరిగిరి స్వామి బోడ నరేష్, సిరిగిరి సారయ్య, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన ఎన్ వి సుబ్బారావు

## మంత్రి ఉత్తమ్ కి ధన్యవాదములు తెలిపిన లబ్ధిదారులు

పాలక వీడు, నవంబర్ 23(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు లబ్ధిదారులు షేక్ లతీబా భర్త బాల సైదా, రామావత్ సక్రు తండ్రి బొజ్జ, కొమరబోయిన అచ్చమ్మ భర్త కాశయ్య, పేరూరి వీరబాబు తండ్రి సైదులు లకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిటి వరమని హాస్పిటల్లో అత్యవసరమైన వైద్య చికిత్స పొందిన పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లబ్ధిదారుల తరఫున మా తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో జ్యోతి, సైదులు, నాగయ్య, శేషు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



# బీసీ లకు అన్యాయం చేసిన రేవంత్ సర్కార్..

పాలక వీడు, నవంబర్ 23(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా లోని పాలకీడు మండలంలో బీసీ లకు అన్యాయం జరిగినదని బీ అర్ ఎస్.మండల పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి ధ్వజమెత్తారు. మండలంలో బీసీ లకు జరిగిన అన్యాయం పై నిర్వహించిన ప్రెస్ మీట్లో అయన మాట్లాడారు. ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ల ప్రక్రియలో మండల వ్యాప్తంగా



వున్న 22 పంచాయితీల్లో ఒక్కటి కూడా బీసీ లకు రాకపోవడం శోచనీయమని.కనీసం వార్డుల్లో కూడా బీసీ లకు అవకాశం కల్పించకపోవడం కాంగ్రెస్ పార్టీకి బీసీ లపై వున్న కపట ప్రేమకి నిదర్శనం అన్నారు. బీసీ రాజ్యాధికారం అంటూనే తడి బట్టతో గొంతు కోశారు తీవ్రంగా ఆరోపించారు. అత్యధికంగా బీసీ జనాభా వున్న గ్రామపంచాయితీ ల్లో సైతం వారికి అవకాశం కల్పించకపోవడం లో ఆ పార్టీ నేతల చేతి వాటం బాగా పనిచేసిందని దుయ్యబట్టారు.ఇక నైనా బీసీ ప్రజలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని గుర్తించి స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## ఊరూరా ఇందిరమ్మ చీరల పంపిణీ


హాలియా,నవంబర్23(ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి



ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నల్లగొండ జిల్లా అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి హజారి గూడెం గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ చీరలను అందజేశారు. కార్యక్రమంలో అలుగుల బ్రహ్మానంద రెడ్డి,ఉడుతూరి భాస్కర్ రెడ్డి,ఏపీఎం లక్ష్మీనారాయణ, సమబావన సంఘం సభ్యులు మాసమ్మ,ఉడుతూరి జయమ్మ, తరి మంగమ్మ,లలిత,స్రవంతి, వెంకటమ్మ,చిన్న ముత్యాలమ్మ, ఎల్లమ్మ,అనుపమ,అశ్విని,పంగా కలమ్మ,పిల్లి వెంకటమ్మ, సహకార సంఘం డైరెక్టర్ గుంటక ధనలక్ష్మి, వెంకట్ రెడ్డి,కుంటి గొర్ల శ్రీనివాస్, బాసిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగేల్ల శ్రీనివాస్ రెడ్డి,ఓబులేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాట రాయుళ్ల పట్టివేత

మిర్యాలగూడ, నవంబర్ 23,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని గణేష్ నగర్ లో ఓ ఇంటి వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయుళ్లను ఆదివారం



రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఆరుగురు నిందితులను పట్టుకొని వారి వద్ద 3,800 నగదు, ఒక కారు, ఆటో, బైకు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# గరిడేపల్లి మండల సర్పంచి రిజర్వేషన్లు ఖరారు

గరిడేపల్లి, నవంబర్ 23(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పరిధిలో గతంలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో గానుగబండ గ్రామ పంచాయతీ ఆవాస గ్రామంగా ఉన్న కొండాయి గూడెం ప్రస్తుతం ప్రత్యేక గ్రామ పంచాయతీ గా ఏర్పాటయింది. దీంతో గరిడేపల్లి మండల పరిధిలో గ్రామ పంచాయతీల సంఖ్య మొత్తం 33కు చేరింది. కాగా హుజూర్ నగర్ ఆర్డీఓ ఆఫీసు లో ఉదయం 11 గంటలకు రిజర్వేషన్లు డ్రా తీయగా గరిడేపల్లి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.

6 గ్రామ పంచాయతీలకు 3 ఎస్సీ జనరల్ కు, 3 ఎస్సీ మహిళ లకు రిజర్వేషన్ కేటాయించారు
అందులో భాగంగా
1:కల్మలచెరువు - ఎస్సీ జనరల్
2:తాళ్ల మల్కాపురం - ఎస్సీ జనరల్
3: పరెడ్డిగూడెం - ఎస్సీ జనరల్ కేటాయించగా
1:అప్పన్నపేట - ఎస్సీ మహిళ
2: కాల్వపల్లి - ఎస్సీ మహిళ




3: కోదండ రామపురం - ఎస్సీ మహిళ లకు కేటాయించారు.

3 గ్రామ పంచాయతీ లకు 2 ఎస్టీ జనరల్ కు, 1ఎస్టీ మహిళ కు రిజర్వేషన్ కేటాయించారు
అందులో భాగంగా
1: చిన్న గారకుంట తండా - ఎస్టీ జనరల్
2:శీతల తండా - ఎస్టీ జనరల్ (100%) కేటాయించగా
1:లచ్యా తండా - ఎస్టీ మహిళ కు కేటాయించారు.

8 గ్రామ పంచాయతీ లకు బీసీ రిజర్వేషన్ కాగా అందులో 4బీసీ జనరల్ , 4బీసీ మహిళకు కేటాయించారు.
1: గరిడేపల్లి - బిసి మహిళ ,
2:సర్వారం - బీసీ మహిళ,
3:గానుగ బండ - బీసీ మహిళ,
4: కొనాయి గూడెం - బీసీ మహిళ కు కేటాయించగా
1: పొనుగోడు - బిసి జనరల్
2: రాయినిగూడెం - బిసి జనరల్
3:వెలిదండ - బిసి జనరల్
4: కట్ట వారి గూడెం - బిసి జనరల్ కు కేటాయించారు.

16 గ్రామ పంచాయతీలకు 8 జనరల్ కు , 8 జనరల్ మహిళ కు కేటాయించారు.
అందులో భాగంగా
1:అబ్బి రెడ్డిగూడెం - జనరల్ మహిళ
2:గడ్డిపల్లి - జనరల్ మహిళ
3:గారకుంట తండా - జనరల్ మహిళ
4:వెంకట్రాంపురం - జనరల్ మహిళ
5:రామచంద్రాపురం - జనరల్ మహిళ
6:రంగాపురం - జనరల్ మహిళ
7: కొత్తగూడెం - జనరల్ మహిళ
8:కొండాయిగూడెం - జనరల్ మహిళ (నూతన గ్రామపంచాయతీ) కేటాయించగా,
1:ఎల్బీనగర్ - జనరల్
2:లక్ష్మీపురం - జనరల్
3:మంగాపురం - జనరల్
4:కాచ వారి గూడెం - జనరల్
5:కీతవారిగూడెం - జనరల్
6:కుతుబ్షాపురం - జనరల్
7:రేగులగడ్డ తండా - జనరల్
8:మర్రికుంట - జనరల్ కు కేటాయించారు.

# సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లో బి సి లకు అవమానం

## 22 గ్రామ పంచాయితీల్లో సర్పంచ్ చేసే బి సి నాయకులే లేరా?

## కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడుతున్న బీసీ నాయకులు

పాలకవీడు, నవంబర్ 23(ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వహణకు గాను రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులు, అధికారు లతో జరిగిన సమావేశంలో నియోజకవర్గం లోని వివిధ మండలాల కు చెందిన గ్రామ పంచాయతీల రిజర్వేషన్లను ప్రకటించారు. పాలకీడు మండలంలో 22 గ్రామపంచాయతీలలో సర్పంచి పోటీలో బీసీలు సర్పంచి పదవికి పోటీ చేయడానికి వీలు లేకుండా రిజర్వేషన్ కల్పించారు అని స్థానిక బీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ లాటరీ పద్ధతిలో మా బీసీలకు అన్యాయం జరిగింది దీనిని సరిచేసి మా బీసీలకు కూడా అవకాశం కల్పించాలని బీసీలు కోరుతున్నారు.

పాలకీడు మండలంలోని 22 గ్రామపంచాయతీల రిజర్వేషన్లను క్రింది విధంగా ప్రకటించారు.

ఆన్ రిజర్వుడు : 11
వీటిలో మహిళా రిజర్వుడ్ : 5




1.అలింగా పురం
2.బెట్ట తండా
3.బొత్తల పాలెం
4.గుడుగుంట్ల పాలెం
5.సజ్జా పురం
అన్ రిజర్వుడ్ జనరల్ : 6
6.దేవుల తండా
7.గుండెబోయిన గూడెం
8.మహంకాళి గూడెం
9.మూసి ఒడ్డు సింగారం
10 మీగడం పాడు తండా
11 శూన్య పాడు
%ూజ% రిజర్వుడ్ : 4
12. నాగిరెడ్డి గూడె%శీ%13. పాలకవీడు మహిళ
14.రావిపాడు మహిళ
15.ఎల్లాపురం
%ూు% రిజర్వుడు : 7
16. చెరువు తండా
17. జాన్ పహాడ్ దర్గా
18. జాన్ పహాడ్
19. రాఘవాపురం
20. గుండ్ల పహాడ్
21. హనుమయ్య గూడెం
22. కోమటికుంట ఖరారు అయినట్లు ఆర్డీవో శ్రీనివాసులు వెల్లడించారు.




# క్రీడల వల్ల విద్యా ఉపాధి అవకాశాలు మెరుగు

## ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, నవంబర్23(ప్రజా జ్యోతి): విద్యార్థులకు క్రీడలతో విద్య ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి ఉ పయోగపడతాయని ఉమ్మడి నల్లగొండ




జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు.ఆదివారం హాలియా పట్టణంలోని టైమ్స్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 69 వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారుల బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలతో విద్య ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు.క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చక్కటి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రీడాకోటలో ఉద్యోగ అవకాశాలు సాధించవచ్చు అని తెలిపారు.క్రీడలతో శారీరక మానసిక ఉ ల్లాసానికి దోహదపడతాయని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని రెండిటిని క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని సూచించారు.రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. బాలుర విభాగంలో మొదటి బహుమతి ఖమ్మం,ద్వితీయ బహుమతి నల్లగొండ తృతీయ బహుమతి మహబూబ్ నగర్ బాలికల విభాగంలో మొదటి బహుమతి నల్లగొండ,ద్వితీయ బహుమతి ఖమ్మం,తృతీయ బహుమతి హైదరాబాద్ జట్లకు అందజేశారు.కార్యక్రమంలో ఎస్ జి




ఎఫ్ జిల్లా సెక్రటరీ జి.విమల, అబ్జర్వర్ కృష్ణ,కన్వీనర్ రమణ, ఫిజికల్ డైరెక్టర్లు వెంకట్రామిరెడ్డి, ప్రసాద్,ఎల్లయ్య కరస్పాండెంట్ మంద నరేందర్ రెడ్డి,కోటిరెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎన్ సిసి 78వ ఆవిర్భావ దినోత్సవ ర్యాలీ

## ఆకట్టుకున్న విద్యార్థుల అవగాహన ప్రదర్శనలు

నాగార్జునసాగర్, నవంబర్ 23 ప్రజా జ్యోతి: నాగార్జునసాగర్‌లో ఘనంగా ఎన్‌సీసీ 78వ ఆవిర్భావ దినోత్సవ ర్యాలీ నిర్వహించారుఆదివారం నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ అధ్యక్షతన 78వ ఎన్.సి.సి ఆవిర్భవ దినోత్సవని అత్యంత వైభవంగా నిర్వహించారు,ముందుగా వన్, టూ,ఎన్,సి.సి విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.పాఠశాల ఆవరణ లో ర్యాలీ వేడుకలను నిర్వహించారు, విద్యార్థులు పూర్తి యూనిఫాంతో,అత్యంత క్రమశిక్షణతో చేసిన విద్యార్థుల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి,విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని ప్లాకార్డులు,పలికారు,ఈ సందర్భంగా మున్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ 78 ఏళ్లుగా దేశ రక్షణలోనూ,ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ ఎన్‌సీసీ క్యాడెట్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమ న్నారు.విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, దేశభక్తి,సేవాభావాన్ని అలవర్చుకోవడానికి ఎన్‌సీసీ ఒక అద్భుతమైన వేదిక అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో,ఏ.టి.పి సంతోష్,ఎన్ సి సి అధికారులు,వెంకటేష్ గణేష్ మరియు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు

పెన్‌పహాడ్, నవంబర్ 23(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని



ధర్మపురం, మేఘ్య తండా గ్రామ పంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పని చేస్తోంది. ఉచిత బస్సు సౌకర్యం, నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ, ఇందిరా మహిళాశక్తి పథకం కింద మహమ్మదాపురం గ్రామంలో వన్ మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు వంటి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లి కొండ మనోహర్, గుండు వెంకన్న, ముక్కెర్ల లెనిన్, పిట్టల రామకృష్ణ, బోడిశెట్టి సైదులు,నెమ్మది లింగయ్య, వెంకటేశ్వర్లు, ముఖ్యర వెంకన్న, మహిళా అధ్యక్షురాలు దొంగరి రేణుక, బుక్ కీపర్ నిమ్మల సునీత, వెంకటలక్ష్మి, సుజాత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కస్తాల గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం

చండూరు నవంబర్ 23(ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ఇందిరా




మహిళా శక్తి ప్రోగ్రాం ద్వారా మహిళలకు చీరల పంపిణీ చేసిన సందర్భం ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ నాతాల వనజ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండమల్ల నర్సింహా సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ కట్ట బిక్షం,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పంగా రామకృష్ణ, సేవాదళ్ మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు దోనాల శ్రీనివాసరెడ్డి, కస్తాల 9వ వార్డు మెంబర్ జాల రవీందర్ రెడ్డి చండూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంటే కంపు అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంటె కంపు కిరణ్ కుమార్ గ్రామ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.